క్లుప్తంగా

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాబ్‌మేళా ముందస్తు ప్రిపరేషన్‌గా మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ట్రైనింగ్ ఆఫీసర్‌గా శంకరన్ వెంకటరమణ, సురేష్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. జూలై 24 వరకు ట్రైనింగ్ ఇవ్వనున్నారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పృథుకళ, ప్రభాకర్, శివకృష్ణ, తదితరులున్నారు.

రక్త నమూనాల సేకరణ

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో జ్వర పీడుతుల రక్త నమూనాలను గురువారం తీసుకున్నారు. గ్రామంలో అక్కడక్కడ జ్వరాలు విపరీతంగా ఉండటంతో డెంగీ, చికున్ గున్యా టెస్టుల కోసం రక్త నమునాలను సేకరించినట్లు వైద్యాధికారి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ షాహిద్, హెచ్ఈవో ఫయ్యాద్ అలీ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్, ఎఎన్ఎంలు సునిత, సైదమ్మ ఉన్నారు.

రూ.5లక్షల బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందజేస్తున్న నాగబాబు

అడవిదేవులపల్లి : మండల కేంద్రానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు గురువారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గోపి కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జన సేన కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటర్ కోట్రా గోవర్ధన్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ శంకర్ గౌడ్, సాగర్, ఆర్‌కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సరైన వసతులు కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సరిపడా వసతులు కల్పించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేశ్ అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను సందర్శించారు. అనంతరం విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, హాస్టళ్లపై నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆయన వెంట బీజేపీ దళిత మోర్చ జిల్లా కార్యదర్శి మంద శివ, పట్టణ అధ్యక్షులు దైద సోములు తదితరులున్నారు.

టీపీయూఎస్ సభ్యత్వ నమోదు

కొండమల్లేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెంటయ్య, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, భిక్షపతి, సైదులు, వెంకటేశ్వర్, సంతోష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆక్రమణలో ఊర చెరువు

- 50 ఎకరాలకు పైగా కబ్జా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



ఆక్రమణకు గురైన కొండ్రపోల్ ఊర చెరువు



తక్కువ ఎత్తులో నిర్మించిన అలుగు

మిర్యాలగూడ : రైతులకు వందలాది ఎకరాలకు సాగునీటితోపాటు మత్స్యకార్మికులకు ఉపాధి చూపుతున్న ఊర చెరువు కబ్జాకు గురైంది. ప్రధానంగా ఓ ఉన్నతాధికారి బంధుగణమే ఆక్రమణలకు తెరలేపింది. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పై అధికారి కావడంతో అక్కడి నుంచి కిందిస్థాయి సిబ్బందికి హుకూం జారీ చేస్తున్నారు. అనేక సార్లు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సైతం ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. సదరు అధికారి మనోళ్లే... దానికి జోలికి పోకండంటూ ఆదేశాలు ఇవ్వడంతో సంబంధిత అధికారులు ఆక్రమణలను తొలగించేందుకు సాహసించడం లేదు. దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ ఊర చెరువు 177.30 ఎకరాల విస్తీర్ణంలో ఉండి సుమారు 800 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. వర్షాకాలంలో ఈ చెరువుకు 20కిలోమీటర్ల పరిధిలోగల పరివాహక ప్రాంతం నుంచి వరద వస్తుంది. సాగర్ వృథా జలాలు చెరువులోకి వస్తుండడంతో రైతుల సాగుకు చింత లేకుండాపోయింది. అయితే ఈ చెరువు మీద అక్రమార్కుల కన్ను పడడంతో సుమారు 50 ఎకరాలకు పైగా కబ్జాకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు పై భాగాన శిఖం భూములకు ఆనుకోని చర్లతండా, పర్సునాయక్‌తండాకు చెందిన రైతుల భూములు ఉన్నాయి. సదురు రైతులు శిఖం భూమి తమవని చెప్పుకుంటూ సాగు చేసుకుంటున్నారు. కొందరు చెరువులో బావులు, బోర్లు వేసుకుంటూ విద్యుత్ మోటార్లతో నీటిని పైపులైన్ల ద్వారా తరలిస్తున్నారు. గత ప్రభుత్వం కొండ్రపోల్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకుగాను సుమారు రూ.1.15కోట్లను మంజూరు చేయగా పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. పూడికను చెరువు ముందు ప్రాంతంలో తవ్వకాలు చేపట్టగా శిఖం భూముల్లో చేపట్టలేదు. పనుల్లో భాగంగా చెరువు అలుగును రెండు అడుగులు కిందకు నిర్మాణం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలుగు ఎత్తు ఉన్నట్లయితే శిఖం భూములు నీట మునిగి సాగుకు యోగ్యంగా ఉండవని అధికారులు, గుత్తెదారులపై ఒత్తిడి చేసి తగ్గించినట్లు తెలుస్తుంది. ఫలితంగా చెరువు నీరు తొందరగా ఖాళీ అవుతున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు.

హద్దులు గుర్తించలేదు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నీటి పారుదల, రెవెన్యూశాఖలు సర్వే చేపట్టి పలు చెరువు శిఖం భూములకు హద్దులు నిర్ణయించి రాళ్లను పాతారు. కాని కొండ్రపోల్ ఊర చెరువుకు నేటి వరకు హద్దులు గుర్తించకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది. పలుమార్లు అధికారులు హద్దులు నిర్ణయించేందుకు సిద్ధమవగా అక్రమార్కుల ఒత్తిళ్లకు తలొగ్గాల్సి వచ్చింది. దీంతో ఇటీవల గ్రామస్తులు కలెక్టర్‌ను, ఆర్డీఓను కలిసి చెరువును కాపాడాలని వినతిపత్రాలు అందజేశారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

చెరువు ఆక్రమణకు గురైనట్లు తమ దృష్టికి వచ్చింది, రెవెన్యూ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించి రాళ్లను ఏర్పాటు చేస్తాం. శిఖం భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవు.

– జనార్దన్, ఇరిగేషన్ డీఈ

మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌తో రేపు ఫోన్ ఇన్



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య అధ్వానంగా ఉందా..ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు చెత్తా చెదారంతో నిండుకుపోయాయా.. డ్రెయినేజీలు, రోడ్లు సరిగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా.. .అయితే మీ సమస్యలపై నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేయండి. మున్సిపల్ కమిషనర్‌తో ఈనెల 20వ తేదీన 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది.



మహ్మద్ యూసుఫ్
మున్సిపల్, కమిషనర్

తేది. 20.07.2024 శనివారం
సమయం : ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు

దయల్ చేయాల్సిన ఫోన్ నంబర్ :
9849905914

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు అవసరం



అవగాహన కల్పిస్తున్న ట్రైనర్ సత్యనారాయణ

మిర్యాలగూడ టౌన్ : వ్యక్తిత్వ వికాస తరగతులు విద్యార్థులకు ఎంతో అవసరమని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సైర్టిఫై ట్రైనర్, మామిడి సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి చదువుతో పాటు విలువలతో కూడిన బాటలు వేసుకునేందుకు ఈ శిక్షణ ఎంతో అవసరమన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంపా నాగేశ్వర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను తీర్చిదిద్దేందుకు మాలాంటి వారిని ఎంతో మందిని తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా గంపా నాగేశ్వర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలత, రజిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

కిష్టరాయినిపల్లి భూ నిర్వాసితుల ఆందోళన



దీక్ష చేస్తున్న నిర్వాసితులు

చింతపల్లి : మండల పరిధిలోని కిష్టరాయినిపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం కిష్టరాయినిపల్లి, ఈదులగండి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ప్రాజెక్టు కింద ఈదులగండి గ్రామంలోని సుమారు వంద మంది రైతులకు చెందిన భూములు, నివాస ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. వారికి సరైన పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. 200 ఎకరాలకు పైగా భూమి ప్రాజెక్టు కింద కోల్పోయామని, ఊరు అక్కడి నుంచి ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు గతంలో ఎకరానికి రూ.4.20లక్షల చొప్పున పరిహారం అందించారని తెలిపారు. ఆర్‌అండ్ ప్యాకేజీ కింద ఇంత వరకు 75 కుటుంబాలకు పరిహారం అందలేదని, అంతేగాకుండా గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నాలుగు రోజుల నుంచి భూ నిర్వాసితులు ఆందోళనకు దిగడంతో అధికారులు, పోలీసులు కలగజేసుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో రైతులకు పోలీసులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో రైతులు జంగయ్య, యాదగిరి, లింగస్వామి, భాస్కర్, నగేస్, శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలని వినతి



దేవరకొండ : ఎమ్మెల్యే బాలునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

దేవరకొండ : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, యాదగిరి, శైలు, విమల, పుష్పలత, కోటమ్మ, కళావతి, జయ, రేవతి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఆశా వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈనెల 24న నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఆశలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి బైరం దయానంద్, మహేశ్వరి, రమణకుమరి, పద్మ, గౌసియా, శారద, విఘ్నేశ్వరి, వసంత, జయమ్మ, నాగలక్ష్మీ ఉన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

చందంపేట : రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని డీటీసీఎస్ హనుమంతు వెంకటేష్‌గౌడ్ అన్నారు. గురువారం చందంపేట మండలంలోని చిత్రియాల, బుడ్డోనితండా, పెద్దమూల, యాపలపాయతండ, రేకులగడ్డ, యల్మలమంద గ్రామాల్లో రేషన్ షాపులను తనిఖీ చేసి ఈ పాస్ యంత్రాల పని తీరును పరిశీలించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించానా, విక్రయిస్తే కార్డుదారుల కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు. .

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

చింతపల్లి : మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ వెంకటేశ్వరనగర్, కుర్మేడు, కుర్రంపల్లి, వింజమూరు, ఆదర్శ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు.

విద్యారంగం సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్, మండల కార్యదర్శి వీరన్ననాయక్‌లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, గిరిధర్, విష్ణు, అజయ్, రాజేష్, గణేష్,సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు నాణ్యమైన విద్య

మిర్యాలగూడ : అంగన్‌వాడీ కేంద్రాల్లోనే మూడేళ్లలోపు చిన్నారులకు ప్రీస్కూల్‌లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు సీడీపీఓ మమత తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని బండమీదిగూడెం, ఊట్లపల్లి–2 అంగన్‌వాడీ కేంద్రాల్లో ×అమ్మ మాట– అంగన్‌వాడీ బాట¤ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ బుక్స్, మెటీరియల్స్ అందిస్తున్నందున ప్రీ స్కూల్ చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా అందించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.రేవతి, టీచర్లు ఉమామహేశ్వరి, నాగమ్మ, ఆశా వర్కర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం బలోపేతానికి కృషి

హాలియా : నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సంఘ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ అన్నారు. అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణను అనుముల మండల నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నడ్డి మల్లేష్ , సంఘం ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి సైదులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మిర్యాలగూడ : రైతువేదిక వద్దకు రైతులతో కలిసి ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితర నాయకులు



మిర్యాలగూడ : దామరచర్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



హాలియా : సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ వింటున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, తదితరులు

హాలియా : రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి నారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమనరేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, రాజారమేష్ యాదవ్, కృష్ణారెడ్డి, శ్రీను, జిల్లా ఏడీఏ ఎఫ్ఐసీ శాంతి నిర్మల, ఎంపీడీఓ సుజాత, ఏఓ సరిత, బ్యాంకర్లు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని రైతుల సంక్షేమాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుంచి కొనసాగిన ర్యాలీ ఎంపీడీఓ కార్యాలయం వరకు నిర్వహించి, బాణాసంచా కాల్చారు. అనంతరం రైతు వేదికలో రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నాగమణి, ఎంపీడీఓ శేషగిరిశర్మ, తహసీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిబాలు, బసవయ్య గౌడ్, షేక్ జిందా, పీతాంబర్‌రెడ్డి, ఇబ్రాయిల్, నరేందర్, నరేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానాకి పాలాభిషేకం

రైతు రుణమాఫీ సంబురాల్లో భాగంగా దామరచర్ల మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్కైలాబ్‌నాయక్, శ్రీనివాస్, సాయి, కిరణ్, నాగునాయక్, జనార్దన్, రవితేజ, సిద్దునాయక్, నాగరాజు, సిద్దయ్య, గుంజ రామయ్య, నరసింహారెడ్డి పాల్గొన్నారు.అలాగే మండలంలోని తుంగపాడు గ్రామంలోని రైతులతో కలిసి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుకట్ల లింగయ్యయాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

నిబద్ధతతో రైతులకు రుణమాఫీ అమలు

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో రుణమాఫీ పథకం అమలు చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. రైతు రుణమాఫీ నేపథ్యంలో గురువారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి రైతు వేదికలో నిర్వహించిన సంబరాలకు ఆయన హాజరై మాట్లాడారు. అంతకు ముందు పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి ఆయన పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీలక్ష్మీ,నాయకులు నర్సింహ్మారెడ్డి, సిరాజ్‌ఖాన్, వెంకటయ్య, రుక్మారెడ్డి, ధనలక్ష్మీ, దేవేందర్‌రావు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, అధికారులున్నారు.

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం గురువారం రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేయడంపై వేములపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, కాంతారెడ్డి, ఏఓ రుషేంద్రమణి, ఏఈఓ నితిన్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

త్రిపురారం : మొదటి విడత ముణమాఫీ నిదుల విడుదుల సందర్భంగా మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసినన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఏఓ పార్వతి చౌహాన్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు సైదయ్య, భాస్కర్ రవి కుమార్, జానయ్య, పద్మ, వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నిడమనూరు : రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద సంబురాలు నిర్వహించారు. గురువారం లక్షలోపు రుణాలను మాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో డబ్బులు వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మునికృష్ణయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యం, మాజీ వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటరెడ్డి రైతులు, ఏఈఓలు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు మోసాల శ్రీనివాస్, రైతులకు, కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు.

పెద్దవూర : రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు, అధికారులతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి , మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, యాదగిరిగౌడ్, నాయకులు ఎంపీడీఓ హఫీజ్, ఏఓ సందీప్ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు



త్రిపురారంలో..



వేములపల్లిలో..

చందంపేట : మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు రుణమాఫీ గురువారం నుంచి మొదలు కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల బద్యానాయక్, గోసుల అనంతగిరి, మల్లారెడ్డి, నజీర్, నోముల మల్లయ్య, ఎండి.సాధిక్, భాస్కర్, మమ్ము పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీలోని రైతు వేదిక వద్ద గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం రైతులు నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఏఓ వెంకన్న, ఏఈఓ సర్దార్, సురేష్, సీఈఓ తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, లాలు నాయక్, జగన్‌నాయక్, రామస్వామి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతురుణమాఫీ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లి ఎక్స్ రోడ్డు నుంచి రైతు వేదిక వరకు బాణాసంచా కాల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వైస్ చైర్మన్ నల్లా సుధాకర్ రెడ్డి, ఎరుకలి వెంకటయ్య, గౌడ్, గుండ్లపల్లి నర్సింహారెడ్డి, మల్లేష్, ఏఈఓలు నర్సింహా, మధు, అరుణ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, జాలచినసత్తయ్య యాదవ్ , పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్ష రుణమాఫీపై స్థానిక రైతు వేదికలో రైతులు సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని విన్నారు. కార్యక్రమంలో రుణ మాఫీ నోడల్ అధికారి పద్మ, ఏఈఓలు రమేష్, మహేష్, ఎస్ఐ శేఖర్ ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని విన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గల రైతువేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాండు, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యం



తిరుమలగిరి : పీఆర్‌టీయూ సభ్యత్వాలను ప్రారంభిస్తున్న ఎంఎన్‌ఓ శ్రీనివాస్

గుర్రంపోడు : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యమని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలో పలు పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ సేకరణను ప్రారంభించారు. అనంతరం ఆయన సభ్యత్వాన్ని మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన దేవరకొండ మండల మాజీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌కు, పీఏపల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శి తిరుమలరావులకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్‌లు, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొక్క పరశురాంగౌడ్, కూన్‌రెడ్డి సైదిరెడ్డి అన్నారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఎంఎన్‌ఓ కొనమంచిలి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సక్రు నాయక్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, భాను, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కేతావత్ మూనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అనీల్‌కుమార్, పరమేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, సైదులు, శ్రీనివాస్‌రావు, రవికుమార్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

హాలియా : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా కల్లుగీత వృత్తిని ఆధునీకరించి అభివృద్ధి చేసి కల్లుగీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొగాని సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హాలియా పట్టణంలో నిర్వహించిన అనుములు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లుగీత వృత్తిపై అవగాహన లేని గత ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరులుగా చూసి కల్లుగీత వృత్తిని భ్రష్టు పట్టించారని, కష్టపడి వృత్తి చేసుకుని బ్రతికే కార్మికులపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మండల కార్యదర్శి నర్సింగ్ సైదులు పాల్గొన్నారు.